

## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 07చౌటుప్పల్ మండలం గ్రామం మల్కాపురం లో శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం లో తొలి ఏకాదశి పురస్కరించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తనంతరం తేదీ 12 /7/ 2025 శనివారం నుండి 14/ 7 /2025 సోమవారం వరకు జరుగు 20వ బోనాలు ఉత్సవ కరపత్రం,వాల్ పోస్టర్లు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరు మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, నాయకులు మోదుగల రమేష్ గౌడ్,ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి ,చిట్టంపల్లి జంగయ్య ,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి,సంగం యాదమ్మ మల్లేష్ ,ఫకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ,ఈదుదుల లింగస్వామి ,పబ్బు కిరణ్ గౌడ్ ,శివప్రసాద్ శర్మ అర్చకులు సిబ్బంది ఏ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కంజర్ల కృష్ణ మూర్తి....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నేడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విశిష్ట విద్యావేత్త మరియు ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడుడాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి 124వ జయంతి సందర్భంగా పటాన్ చెరువు నియోజకవర్గం పరిధిలోని హెచ్ఐజి నివాసంలో బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణ మూర్తి మాట్లాడుతూ సాంస్కృతిక జాతీయవాదమే ఆలంబనగా భారతీయ జనసంఘ్ ను స్థాపించిన క్రాంతదర్శి “ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా” అని నినదించిన సాహసి తన జీవితాంతం హైందవ జాతీయవాదం కోసమే కృషి చేసిన తాపసి డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, సునంద, సుజాత, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు.



## శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నేడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విశిష్ట విద్యావేత్త మరియు ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడుడాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా , హుడా కాలనీలో హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్రరావు , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు , బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ , బీజేపీ నాయకులు రామ్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.



## తాజ్ పూర్ లో భక్తిశ్రద్ధలతో ఘనంగా మొహర్రం వేడుకలు

### ఉత్సవాలకు హాజరైన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో మొహర్రం వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి గుండాన్ని తవ్వి పీర్లను అలంకరించారు. డప్పుచప్పులతో నృత్యాలు చేస్తూ, గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. ఆఖరు రోజు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి షర్బత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికయుత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సమ్మెతో కార్మిక వర్గం ఐక్యతను చాటుదాం

- పని గంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర వెనక్కు తీసుకోవాలి
- సమ్మెకు మద్దతుగా బైక్ ర్యాలీ



మందమర్రి జులై 6: వార్త మిర్రర్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసి కార్మిక వర్గం ఐక్యతను చాటాలని సిఐటియు అనుబంధ కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ కోరారు. జూలై 9 దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రామకృష్ణాపూర్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ రామకృష్ణాపూర్ కార్మిక కాలనీల గుండా మందమర్రి మార్కెట్, కార్మిక కాలనీల నుండి యూనియన్ కార్యా లయం వరకు చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్, వెంకటస్వామి లు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మికులకు చెంప పెట్టులా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే సవరించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీ కరణను నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఆయుధమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. రైతులకు కనీసం మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణి లో విజయవంతం చేయాలని వారు కోరారు. బొగ్గు గనులు లేకపోతే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు. మరోవైపు పని గంటల పెంపును వ్యతిరేకిస్తు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగు తుండగా, బిజెపి ప్రభుత్వం తీర్పు బాటలోనే రాష్ట్రం లోని ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం మేమేం తక్కువ కాదన్నట్లు 10 గంటలకు వరకు పనిచేయించు కోవచ్చంటు జీవో విడుదల చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు. పని గంటల పెంపును ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నిక ల్లో భంగపాటు తప్పదని వారు స్పష్టం చేశారు. మరో వైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, నామని సురేష్, పసునూటి శ్రీకాంత్, లింగాల రమేష్, కవ్వ చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్ అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటి కి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు





మందమర్రి జులై 6: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణం లోని తెలంగాణ ఆదర్శ (మోడల్) పాఠశాలకు చెందిన విద్యార్థులు బాసర ఐఐఐటి లో ప్రవేశాలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నిమ్ తెలిపారు. ఎంపికైన వారిలోసీహెచ్ సిరి, అఫ్రీన్, సఫ్రీన్, సోఫియా ప్రేరణ, అశ్విక్ తేజ్, లు ఉన్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. జిల్లా వ్యాప్తంగా 30 మంది విద్యార్థులు ఐఐఐటికి ఎంపిక కాగా అందులో పట్టణానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు 5 గురు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు, అంకిత భావంతో బోధించే ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతోనే ప్రతిష్టాత్మక ఐఐఐటీ లో విద్యార్థులు సీట్లు సాధించా రని ఆమె స్పష్టం చేశారు.



## శిల్పారామం లో అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భక్తి సంగీతం మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీ వి ఎస్ ఎం మూర్తి ద్విభాష్యం శిష్య బృందం జిష్ణు, అలేఖ్య, సహస్ర, ప్రజానా, స్వరణ్,అనంత్ ప్రేమ్ సాయి, జోవిక, రామ్ వరుణ్, శ్రీ చరణ్, స్నేహ, శాన్వి లాస్య, అక్షర, రామ్ తరుణ్, రామ్ అరుణ్ లు అన్నమాచార్య కీర్తనలు, రామదాసు కీర్తనలు, సకల దేవత కీర్తనలను ఆలపించారు. కుమారి సునయన ప్రభ ద్విభాష్యం తన భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, అన్నమాచార్య కీర్తన , తిల్లాన, భాగ్యదా లక్ష్మి మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. డాక్టర్ శ్రీమతి ఇందిరా ప్రేమ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 06

డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వలిగొండ రోడ్డు లో అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్ మాట్లాడుతూ... బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బోదుల బిక్షపతి, ఆరుట్ల నరసింహ, పుర్రు శంకర్, ఆరుట్ల లింగస్వామి, ఊదరి గణేష్, ఆరుట్ల విగ్నేష్, ఆరుట్ల రాజు, చింతల శివప్రసాద్, ఊదరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు..




## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు

### జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి

ఎల్బీనగర్, 5 జూలై :స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బి ఎన్ రెడ్డి నగర్ బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ ప అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి సాహెబ్ నగర్ లోని డా.బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్ గౌడ్, ముద్దగౌని సతీష్ గౌడ్,యాది ముదిరాజ్, సాహెబ్ నగర్ ఎస్సీ సంక్షేమ సంఘము అధ్యక్షులు పారందా జగమోహన్ , ఉపాధ్యక్షులు బిక్షపతి ,బోడ శేఖర్ , జనరల్ సెక్రటరీ గంగం రాజు ,కోశాధికారి కొంగరి మహేష్ ,పరందా నర్సింహా ,పరందా లక్సయ్య ,కొంగరి రమేష్ ,మధు , కొంగరి నరేష్ , కొంగరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద మొహర్రం పండుగను పురస్కరించుకుని కుల మతాలకు అతీతంగా అందరికీ షేర్బత్ పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం మాట్లాడుతూ.. హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహర్రం అని అన్నారు. ఈ పవిత్ర దినం అందరికీ సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసలయ్య, దస్తగిరి, రమేష్, జగదీశ్, ఖాజా, గండయ్య, రాములు, అబ్దుల్ ఘని, వెంకటేష్, సత్య, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



## విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దరువు అంజన్నకు ఆత్మీయ సత్కారం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 06

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక కమిటీ సలహాదారునిగా దరువు అంజన్న నియామకము సందర్భంగా హైదరాబాదు లో దరువు అంజన్న నివాసమున విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు కళాకారునిగా విశేష కృషి చేసిన దరువు అంజన్న కు తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక కమిటీ సలహాదారునిగా ప్రభుత్వము నియమించి గుర్తించిందని విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు అందోజు నాగభూషణం అభినందించారు.ఒక కళాకారునిగా నిరంతరము కృషిచేసిన దరువు అంజన్న సాంస్కృతిక సలహా మండలి కమిటీ సలహాదారులుగా ఎన్నిక కావడం ప్రతిభకు గుర్తింపు అని గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పరిశోధకులు కూరెళ్ళ నరసింహాచారి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుడు నకిరేకంటి సతీష్ పాల్గొని దరువు అంజన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు..



## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 6: కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుమందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు, ఎంబేరి సత్యనారాయణ, చిట్యాల లక్ష్మణ్,తేడ్డు విజయ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

